**తేదీ:** 14 ఏప్రిల్, 2014

# ప్రచార డయరి - 14/04/2014

**అరుణ్ జైట్లీ**

*(ప్రతిపక్ష నేత, రాజ్యసభ)*

కాంగ్రెస్ ఆత్రుత మరింత పెరిగిపోతుంనట్టు కనిపిస్తుంది. రెండు జాతీయ పత్రికలు కాంగ్రెస్ లో ఏమి జరుగుతుందో అని నివేదికలు ఇచ్చారు. మొదటి నివేదిక లో కాంగ్రెస్ ఎంత నిరాశలో ఉన్నదంటే మోడీని నిర్బంధించడానికి, ప్రియాంకా గాంధీ నరేంద్ర మోడీకి వ్యతిరేకంగా వారణాసి సీటు నుంచి పోటీకి అంగీకరించిందని చెప్పింది. మరో పత్రిక, కాంగ్రెస్ ముఖ్యమంత్రులు సీట్లు గెలవకాపోతే, వారి స్థానాలలో మార్పిడి ఉంటుందని ఒక నివేదికలో చెప్పారు.

రెండు నివేదికలు నిజమైన ఉంటే, వాస్తవానికి కాంగ్రెస్ చాల దూరంలో ఉంది అన్న సంగతి నిర్ధారణ అవుతుంది. గాంధీలను అన్ని పక్కల నుంచి చుట్టు ముట్టి ఉన్నారు. 1977 సాధారణ ఎన్నికల్లో ఇందిరా గాంధీ, సంజయ్ గాంధీ లకు ఏమి అయినదో అదే పరిస్థితి ఇప్పుడు ఉంది. ఆర్థిక ప్రజాకర్షణ పని చేయలేదు. కుటుంబం తేజస్సు దూరం అయినది. కానీ కేవలం ఒక కుటుంబం చుట్టూ తిరిగే పార్టీ బహుశా కుటుంబంలోని ప్రస్తుత నాయకుడు ప్రజలను ఆకట్టుకోలేకపోతున్నాడు అని వారికి అనిపిస్తుంది. ఈ సమస్యకు నిజమైన పరిష్కారం కాంగ్రెస్ ను మరింత నిర్మాణాత్మక పార్టీగా చేయడమే. కాంగ్రెస్ పార్టీ పరిష్కారం ఏమిటంటే కుటుంబంలో ఒక సభ్యుడు విఫలమైతే, దానికి ప్రత్యామ్నాయమ మరొక కుటుంబం సభ్యుడులో ఉంటుంది. అంతకుముందు రాసినదానిలో నేను ఈ విషయాన్ని ఊహించి చెప్పాను. నిరాశలో తీసుకొన్న వారణాసిపై నిర్ణయం వాస్తవంగా అమలు చేస్తారని నా ఆశ. దేశంలో ఇప్పుడు ఇతర కుటుంబ సభుల గురించి తెలిసే అవసరం ఉంది.

సమస్య కాంగ్రెస్ ముఖ్యమంత్రులు తో కాదు. కాంగ్రెస్ ఒకవేళ ఓడితే, అది దాని ముఖ్యమంత్రుల వలన కాదు. ఇది పూర్తిగా వారు నడిపించిన పరిపాలన మరియు రాహుల్ గాంధీకి ప్రేరణా వ్యక్తిత్వం లేకపోవడమే కారణం. సమస్య కుటుంబంలోనే ఉన్నప్పుడు, ఎందుకు కాంగ్రెస్ వెలుపల బలిపశువులకోసం అన్వేషిస్తుంది?

ఒక నాగరిక ఎన్నికల్లో కెప్టెన్ అమరేంద్ర సింగ్:

కెప్టెన్ గారుకు ఒంటరిగానే రాజకీయ సంభాషణ స్థాయిని దిగాజార్చగల సామర్థ్యం ఉంది. ఒక నాగరిక సమస్య ఆధారిత ఎన్నికల్లో అతని పరిస్థితి నీళ్ళలోనునుంచి బైట పడ్డ చేప లాంటిది. అమృత్సర్ లో ఉన్న నా స్నేహితులకు, మద్దతుదారులకు మరియు శ్రేయోభిలాషులకు నా సలహా ఏమిటంటే మనము ఈ ఎన్నికలను నాగరికతతో, హుందాగా పోరాడాలి. అమ్రిత్సర్లో తదుపరి ప్రధాన మంత్రి మోడీ గారు కావాలన్న ఆకాంక్ష బలముగా కనపడుతుంది. నామీద మరియు మేము లేవనెత్తిన అంశాల పట్ల ప్రజల అనుకూల వైఖరిని నేను పసిగట్టగలుగుతున్నాను. మేము ఈ ఎజెండా నుంచి పక్క దారి పట్టకూడదు.

కెప్టెన్ నన్ను బయటి వాడిని అని పిలిచారు. అతనిలాగ కాకుండా, నా నరాలలో నూరు శాతం మజా రక్త ప్రవహిస్తుంది. ఈ నా పూర్వీకుల పట్టణం అయినందువలన, నేను ఇక్కడ ఒక నివాసం ఏర్పరచు కుంటాను అని వాగ్దానం చేసాను. నేను ఆ హామీని అమలు చేశాను. కెప్టెన్ సంగతి ఏమిటి? అమృతసర్ ప్రజలు అతనిని కలిసేందుకు తన పాటియాలా బంగాళా బైట ఎన్ని రోజులు వేచి ఉండాలి?

*****